ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 352 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 8 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం

# ఘాటు విమర్శలు

### తీవ్ర పరుష పదజాలంతో!

### రేవంత్ రెడ్డికి కేరళ సీఎం విజయన్ కౌంటర్

### సీఎం హోదాలో అలా మాట్లాడొచ్చా అని విజయన్ ప్రశ్న

**కన్నూర్ ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

ఎప్పుడూ హుందాగా వ్యవహరించే కేరళ సీఎం విజయన్, తాజాగా తెలంగాణ సీఎం రేవంత్‌పై ఘాటుగా స్పందించారు. ఒకరకంగా చెప్పాలంటే రేవంత్ రెడ్డిని కించపరిచేలా ఉండే మలయాళ పదాలను ఉపయోగించడం కేరళ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఇటీవలే రేవంత్ చేసిన కామెంట్స్ తనను వ్యక్తిగతంగా, రాజకీయంగా కించపరిచేలా ఉన్నాయని భావించిన విజయన్ ఈ మేరకు తీవ్రస్థాయిలో స్పందించినట్లు తెలుస్తోంది. మంగళవారం రోజు కేరళలోని కన్నూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో విజయన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, తనపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను కేరళ ముఖ్యమంత్రి తప్పుపట్టారు. మలయాళం భాషలోని పరుష పదజాలంతో సీఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు.

ముఖ్యమంత్రి లాంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రేవంత్ ప్రసంగాల్లో ఇంతటి దారుణమైన భాషను ఉపయోగించొచ్చా అంటూ విజయన్ ఫైర్ అయ్యారు. సీఎం స్థాయి పదవికి తగిన ప్రమాణాలను రేవంత్ పాటిస్తున్నారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కేరళ




ఎన్నికల చివరి దశ ప్రచార కార్యక్రమాల హడావిడి కారణంగా రేవంత్ వ్యాఖ్యలపై స్పందించేందుకు తనకు సరిపడా సమయం లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన అన్ని వ్యాఖ్యలపై త్వరలోనే సరైన సమయంలో స్పందిస్తానని విజయన్ వెల్లడించారు. ఒక ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన కనీస మర్యాదను ఇచ్చారా లేదా అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలని రేవంత్‌కు ఆయన సూచించారు. 'దశ మోనే రేవంత' అనేది మలయాళం భాషలో వ్యంగ్య విమర్శలకు ప్రయోగించే పదం. ఇటీవలే 'నీ పో మోనే విజయ' (నీ పని అయిపోయింది. ఇక వెళ్లు విజయన్) అని సీఎం రేవంత్ విమర్శించారు. దీనికి ..మిగతా 2లో



## తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో,

# కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు

### కేరళం రాష్ట్రంలోని కోవలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

### కేరళం సీఎం పినరయి విజయన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి

### తెలంగాణ అభివృద్ధిపై పరిశీలించుకోవచ్చని సవాల్

**కోవలం, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి ..మిగతా 2లో

## కేరళ ఆలయాలకు అనంత్ అంబానీ

# రూ.18 కోట్ల భారీ విరాళం

- రాజరాజేశ్వరం, గురువాయూర్ ఆలయాల అభివృద్ధికి నిధులు
- 200 ఏళ్ల పురాతన గోపురం
- పునరుద్ధరణకు రూ.12 కోట్లు
- 'వంతార' ద్వారా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



2



## నాతో సహా నా దేశప్రజలు

# ప్రాణత్యాగానికి సిద్ధమే

### ఇరాన్ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా విధించిన డెడ్‌లైన్ సమీపిస్తున్న సమయంలో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధంలో ప్రాణాలను త్యాగం చేయడానికి తనతో సహా ఇరాన్ పౌరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానన్నారు. ఏదేమైనా పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని అనేక స్థావరాలు, మౌలిక సదుపాయాలను ..మిగతా 2లో



## ఆంధ్రజ్యోతి ఆఫీస్‌ను

# తగలబెడతాం

### వేమూరి రాధాకృష్ణపై రోజా తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు దాడికి యత్నించిన సంగతి తెలిసిందే. మరోవైపు తిరుపతిలో ఆంధ్రజ్యోతికి వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ... ఆ సంస్థ ఎండీ వేమూరి రాధాకృష్ణపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జర్నలిజం పేరుతో రాధాకృష్ణ బ్రోకరిజం చేస్తున్నారని, మహిళలను కించపరిచేలా వ్యవహరిస్తే ఊరుకోబోమని ఆమె హెచ్చరించారు. రాధాకృష్ణ డొక్కు సైకిల్‌పై వచ్చి వేల కోట్లకు ఎలా ఎదిగారో అందరికీ తెలుసని రోజా అన్నారు. చంద్రబాబుకు బ్రోకర్‌గా పనులు చేస్తూ 'కొత్త పలుకు' పేరుతో కొవ్వెక్కి మాట్లాడుతున్నారని... ఆ కొవ్వును కరిగిస్తామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ మహిళా నేతల గురించి, ..మిగతా 2లో

# హరీశ్ రావు హౌస్ అరెస్ట్


### పరిగి వెళ్లితీరుతానన్న హరీశ్

- ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణను వ్యతిరేకించిన హరీశ్
- కోటి రూపాయల భూమిని రూ. 10-20 లక్షలకే గుంజుకుంటున్నారని మండిపాటు
- నిరసన తెలుపుతున్న మహిళలను అరెస్ట్ చేశారని విమర్శ
- భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్



**వికారాబాద్ ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం చేపట్టిన భూసేకరణను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా వ్యతిరేకించారు. బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న ఆయనను పోలీసులు గృహనిర్బంధం చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. తనను హౌస్ అరెస్ట్ చేయడంపై హరీశ్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల భూములపై దండయాత్ర చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్, భువనగిరి వంటి ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ..మిగతా 2లో



2

## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు

# భారీ వర్ష సూచన

### ఏపీలో 9 జిల్లాలకు రెడ్ అలర్ట్

### తెలంగాణలో 5 జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరిక

## కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటే

# పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో దేవుడికే తెలియాలి

### రాజ్‌నాథ్ సింగ్

- పాక్ మంత్రి వ్యాఖ్యలకు కౌంటర్
- 55 ఏళ్ల క్రితం జరిగిన విషయం గుర్తుంచుకోవాలని సూచన
- పాకిస్థాన్ ఉద్రిక్తలు పెంచే ప్రకటనలు చేయవద్దని హితవు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

కోల్‌కతాను, పశ్చిమ బెంగాల్‌ను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో పొరుగు దేశాలు భారత్‌పై దుస్సాహసానికి పాల్పడవద్దని కొన్ని రోజుల క్రితం ఆయన ..మిగతా 2లో



# రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు



**మొదటి పేజీ తరువాయి...**
ఇప్పుడు విజయన్ పరుష పదజాలంతో కౌంటర్ ఇచ్చారు.

**బీజేపీకి గుండు సున్నా ఖాయం**

కేరళ ప్రజలంతా మళ్లీ సీపీఎం సారధ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని సీఎం విజయన్ అన్నారు. 2021 ఎన్నికల నాటి కంటే ఎక్కువ అసెంబ్లీ సీట్లతో ఈసారి అధికారంలోకి వస్తామని విశ్వాసం వెలిబుచ్చారు. అన్నిచోట్లా కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమికి ప్రజా తిరస్కరణే ఎదురవుతోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమి గుండు సున్నాకు పరిమితం కావడం ఖాయమని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడినప్పుడు తాను ఈ అంశాలను గుర్తించానని విజయన్ తెలిపారు.

**రాహుల్, వేణుగోపాల్ ఆరోపణలన్నీ నిరాధారాలు**

"కేరళ ఎన్నికల్లో సీపీఎం- బీజేపీ మధ్య అవగాహన కుదిరిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవి. ప్రజా క్షేత్రంలో ఉన్నప్పుడు జవాబుదారీతనంతో మాట్లాడటాన్ని రాహుల్ నేర్చుకోవాలి. సీపీఎం- బీజేపీ మధ్య సీక్రెట్ డీల్ కుదిరిందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ చేసిన వ్యాఖ్యలన్నీ అవాస్తవాలు. కాంగ్రెస్ నుంచే బీజేపీలోకి ఎక్కువగా ఫిరాయింపులు జరుగుతున్నాయన్న విషయాన్ని వేణుగోపాల్ గుర్తుంచుకోవాలి. బీజేపీ ఎంపీల్లో దాదాపు 30 శాతం మంది కాంగ్రెస్ నుంచి వెళ్లిన వాళ్లే ఉంటారు. కాంగ్రెస్‌లో ఏం జరుగుతోందో వేణుగోపాల్ ఆలోచించుకుంటే మంచిది" అని కేరళ సీఎం పినరయి విజయన్ తెలిపారు.

**బీజేపీ వ్యతిరేక నిరసనల్లో కాంగ్రెస్ ఎందుకు పాల్గొనలేదు?**

"ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసినప్పుడు, ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్ కానీ, రాహుల్ గాంధీ కానీ అస్సలు సహకారాన్ని అందించలేదు. చివరకు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేసింది. ఆనాడు ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోటీ చేయడం అంటే, బీజేపీకి మద్దతు ఇచ్చినట్టు కాదా? కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా కేరళలో మేం నిర్వహించిన నిరసన కార్యక్రమాలకు కాంగ్రెస్, యూడీఎఫ్ కూటమి నేతలనూ ఆహ్వానించాం. కానీ వాళ్లు మా ఆహ్వానాలను తిరస్కరించారు. యావత్ కేరళ రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై మేం నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లోనూ కాంగ్రెస్, యూడీఎఫ్ నేతలు పాల్గొనకపోవడం దారుణం" అని సీఎం విజయన్ చెప్పారు.

**అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై సంప్రదింపులు**

"శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై మేం ఇకపైనా జాగ్రత్తతో కూడిన సంప్రదింపుల వైఖరినే అవలంబిస్తాం. ఎందుకంటే ఆచారాలు, సంప్రదాయాలతో ముడిపడిన ఇలాంటి సున్నితమైన అంశాల్లో కొన్ని షరతులను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వీటిపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం కంటే పండితులు, మేధావులు, సామాజిక సంస్కర్తలతో చర్చించడం మంచిది" అని ముఖ్యమంత్రి విజయన్ పేర్కొన్నారు.

**సహజ కారణాలతోనే రాష్ట్రంలో వరదలు**

"కేరళను కుదిపేసిన ఆకస్మిక వరదలకు మానవ తప్పిదాలే కారణమంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మ్యాథ్యూ కుజల్ నాధన్ చేసిన ఆరోపణలు తప్పు. ఆ వరదలు మనుషుల వల్ల కాదు, కేవలం సహజ కారణాలతోనే సంభవించాయి. నిపుణులు కూడా ఈవిషయాన్ని స్పష్టంగా గుర్తించారు. సీపీఎం నుంచి వెళ్లిపోయిన సీనియర్ నేత జి సుధాకరన్ (యూడీఎఫ్ అభ్యర్థి - అంబలప్పుజ) మా కూటమి అభ్యర్థిపై, మా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బాధ్యతాయుతమైన నేతలు అలా మాట్లాడరు. కాంగ్రెస్‌తో చేతులు కలిపినప్పటి నుంచి జి సుధాకరన్ రాజకీయ ప్రమాణాలను పక్కకు పెట్టి నోరు పారేసుకుంటున్నారు" అని సీఎం విజయన్ చెప్పారు.

## కేరళ ఆలయాలకు అనంత్ అంబానీ

# రూ.18 కోట్ల భారీ విరాళం

**కేరళ, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ కేరళలోని ప్రఖ్యాత ఆలయాల అభివృద్ధి, ఏనుగుల సంరక్షణ కోసం భారీ విరాళం ప్రకటించారు. మొత్తం రూ.18 కోట్లు అందించనున్నట్లు తెలిపారు. సోమవారం ఆయన ప్రసిద్ధ రాజరాజేశ్వరం, గురువాయూర్ ఆలయాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా రాజరాజేశ్వరం ఆలయానికి రూ.3 కోట్లు, గురువాయూర్ ఆలయానికి రూ.3 కోట్లు విరాళంగా అందజేశారు. దీనికి అదనంగా, రాజరాజేశ్వరం ఆలయంలో 200 ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న పురాతన తూర్పు గోపురం పునరుద్ధరణ పనుల కోసం మరో రూ.12 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. రాజరాజేశ్వరం ఆలయంలో అనంత్ అంబానీ ప్రత్యేక పూజలు చేసి, సంప్రదాయ ఆచారాలు పాటించారు. ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన రూ.3 కోట్ల చెక్కును టీటీకే దేవస్వోం అధ్యక్షుడు టీపీ వినోద్ కుమార్, ఈవో కేపీ వినయన్ వంటి అధికారులకు అందించారు. అనంతరం గురువాయూర్ ఆలయంలోనూ ప్రార్థనలు చేసి రూ.3 కోట్లు విరాళమిచ్చారు. అంతేకాదు, గురువాయూర్ ఆలయంలోని ఏనుగుల సంక్షేమానికి కూడా అనంత్ ప్రాధాన్యత ఇచ్చారు. తన వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమం 'వంతార' ద్వారా ఏనుగుల కోసం ఆధునిక ఆసుపత్రి, గొలుసులు లేని ఆశ్రయాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఏనుగుల జీవన పరిస్థితులను మెరుగుపరచి, వాటికి శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షణ అందించడమే తమ లక్ష్యమని వివరించారు. "భారతదేశ ఆధ్యాత్మిక సంప్రదాయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదు. అవి విశ్వాసం, సమాజం, కరుణ, ప్రకృతితో మనకున్న సంబంధాన్ని పోషించే జీవన సంస్థలు. ఈ పవిత్ర వారసత్వాన్ని భవిష్యత్ తరాల కోసం కాపాడటం మనందరి బాధ్యత" అని ఈ సందర్భంగా అనంత్ అంబానీ అన్నారు. తమ సేవల ద్వారా భక్తుల అనుభవాన్ని మెరుగుపరచడంతో పాటు, జంతువులకు గౌరవంతో కూడిన సంరక్షణ అందించాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో,

# కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు

**మొదటి పేజీ తరువాయి...**
తాము అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు. ఎన్నికలు కేరళం, తెలంగాణ మధ్య కాదన్న రేవంత్ యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ మధ్య జరుగుతున్నాయని తెలిపారు. పినరయి విజయన్ పని అయిపోయిందన్న రేవంత్‌రెడ్డి, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల తనపై పినరయి చేసిన విమర్శలను రేవంత్‌రెడ్డి తోసిపుచ్చారు.

మోదీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది : తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో కేరళంలో విజయన్ ను కూడా అలా మారుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. విజయన్‌గాడ్ ఫాదర్ మోదీ ఢిల్లీలో ఉన్నారన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి రక్షిస్తున్నారని రేవంత్ వివరించారు. మోదీ, విజయన్ మధ్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేరళంలో సక్సెస్ స్టోరీ విజయన్ పాలనలో వచ్చింది కాదని ఉమెన్‌చాందీ, కరుణాకరన్ కేరళం అభివృద్ధి కోసం బాటలు వేశారన్నారు. పినరయి విజయన్‌కు కాలం అయిపోందని అన్నారు.

తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించవచ్చున్నారు. ఈ విషయంలో తాను విజయన్‌కు సవాల్ విసురుతున్నానన్నారు.చర్చకు సిద్ధం : పినరయి విజయన్ కేరళం ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందుకు సంబంధించి తాను చాలా ఆధారాలు ఇచ్చానన్నారు. వారు తెలంగాణపై(పినరయి విజయన్) తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. దీనిపై పినరయి విజయన్‌తో చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయనకు ఆదర్శవంతమైన నేతలు మోదీ, అమిత్‌షానా లేక జ్యోతిబసు, సోమనాథ్ చటర్జీనా అని ప్రశ్నించారు. విజయన్ ప్రధాని మోదీ సూచనలు తీసుకుంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక మోదీ ఢిల్లీ నుంచి పాలిస్తే మరో మోదీ తిరువనంతపురం నుంచి పాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళంలో విజయన్ మోదీలా పాలిస్తున్నారన్నారు. ఓట్ల కోసం మోదీలానే విజయన్ తన పేరుతో ప్రచారం చేస్తున్నారన్నారు."కేరళంలో పోటీ తెలంగాణ, కేరళం మధ్య కాదు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య జరుగుతోంది. నేను అడిగిన ప్రశ్నలకు ఆయన (పినరయి విజయన్) సమాధానం చెప్పాలి. ఆయన 120 నెలల పాటు కేరళంను పాలించారు. ఆయన తన పాలనపై కేరళం ప్రజలకు సమాధానం చెప్పాలి. నేను వాస్తవాలను ప్రజల ముందు ఉంచాను. ఆ సమాచారంపై ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అందుకే వాస్తవాలతో కూడిన లేఖ కూడా రాశాను. వాటిపై ఆయనతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను. పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ 2023-24 ముందు వరకూ తెలంగాణలో అధికారంలో ఉండేవారు. అప్పుడు తెలంగాణ పరిస్థితిని విజయన్ ప్రస్తావించారు.నేను అప్పుడు అధికారంలో లేను. ఆ పాలనను చూసే తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఇంటికి పంపారు. ఇప్పుడు పినరయి విజయన్ వంతు వచ్చింది"-రేవంత్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రిసీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై స్పందించిన కేరళ ముఖ్యమంత్రి : తనతో చర్చకు రావాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం సీఎం పినరయి విజయన్ స్పందించారు. రేవంత్‌రెడ్డితో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదని వివరించారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీలు ఉన్నాయని, రేవంత్ ప్రభుత్వ పనితీరుపై తెలంగాణ ప్రజలే తీర్పు ఇవ్వాలని విజయన్ తెలిపారు. కేరళంలో ఎన్నికల ప్రచార సభలో అభివృద్ధిపై తనతో చర్చకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.


## కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో దేవుడికే తెలియాలి

**మొదటి పేజీ తరువాయి...**
హెచ్చరించారు. దీనితో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే కోల్‌కతాను లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బెంగాల్‌లో ఒక మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ, పాకిస్థాన్ రక్షణ మంత్రి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. 55 ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఆ దేశం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడిపోయిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. నాడు బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచిందని గుర్తు చేశారు. ఆ సమయంలో పాకిస్థాన్ ఎన్నో పర్యావసనాలు ఎదుర్కొందని అన్నారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచే ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు. బెంగాల్ లేదా కోల్‌కతాపై కన్నేస్తే పాకిస్థాన్ ఇంకెన్ని ముక్కలవుతుందోనని హెచ్చరించారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అగ్నిమాపక భద్రత తనిఖీలు:

**డిఎఫ్ఓ నాగేశ్వరరావు**

**పటాన్ చెరు ,ఏప్రిల్ 07 (ప్రభాత ఉదయం):**



తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలోని పరిశ్రమలు, నివాస, విద్యా, వాణిజ్య మరియు ఇతర సంస్థలలో అగ్నిమాపక భద్రతా ప్రమాణాల అమలు పై ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి నాగేశ్వరరావు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రతి వారం ముందస్తు సమాచారం ఇచ్చి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, నేషనల్ బిల్డింగ్ కోడ్ (ఎన్ బిసి) ప్రకారం అగ్నిమాపక పరికరాల ఏర్పాటు, నిర్వహణ, సక్రమ పనితీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నామని తెలిపారు.అందులో భాగంగా మంగళవారం పటాన్‌చెరు స్టేషన్ అగ్నిమాపక అధికారితో కలిసి పటాన్చెరు,ఐడీఏ పశామైలారం లోని ఎం/ఎస్ న్యూల్యాండ్ లాబొరేటరీస్ లిమిటెడ్, యూనిట్-××, ఎం/ఎస్ క్రామ్సన్ రీసెర్చ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.తనిఖీల సందర్భంగా సంబంధిత సంస్థల సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. సంబంధిత సంస్థలు నేషనల్ బిల్డింగ్ కోడ్‌కు అనుగుణంగా అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేసినట్లు గమనించామని, అయితే కొన్ని పరికరాలు పనిచేయకపోవడం, సరైన నిర్వహణ లేకపోవడం వంటి లోపాలు గుర్తించి, అట్టి లోపాలను వెంటనే సరిదిద్దాలని, అన్ని పరికరాలు ఎప్పటికప్పుడు పనిచేసే స్థితిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలను ఆదేశించామని తెలిపారు.అదేవిధంగా, అగ్నిమాపక భద్రత ప్రమాణాలు పూర్తి స్థాయిలో అమలు చేసిన తర్వాత అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసి) కోసం ఫైర్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలకు అగ్నిమాపక భద్రత పట్ల అవగాహన పెంచడం, ప్రాణాలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలను రక్షించడం ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.జిల్లాలో అగ్నిమాపక భద్రత నియమాలు కచ్చితంగా అమలవుతున్నాయో లేదో నిర్ధారించేందుకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.



## ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు

# భారీ వర్ష సూచన

**హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురవబోతున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఓవైపు మండుతున్న ఎండలు, మరోవైపు వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో విచిత్రమైన పరిస్థితి నెలకొననుంది.

**ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి:**

దక్షిణ కోస్తాంధ్ర, బంగాళాఖాతంపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, రాయలసీమ మీదుగా విస్తరించిన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం నెలకొంది.

రెడ్ అలర్ట్ జిల్లాల జాబితా: శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉంది. భారీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.

వడగాల్పులు: నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మనుబోలు, చిల్లకూరు, గూడూరు మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది.

**తెలంగాణలో పరిస్థితి:**

భారీ వర్షాలు కురిసే జిల్లాలు: భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం. మోస్తరు వర్షాలు: సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది.

ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద గానీ, బహిరంగ ప్రదేశాల్లో గానీ ఉండకూడదని అధికారులు హెచ్చరించారు. వాతావరణ పరిస్థితులను గమనించి అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. కోతకు వచ్చిన పంటలు, ఆరబోసిన ధాన్యం తడవకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.



# హరీశ్ రావు హౌస్ అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి...**
చెందిన అసైన్డ్ భూములను ఇండస్ట్రియల్ పార్కుల పేరుతో లాక్కునేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పుడు కోటి రూపాయల విలువైన భూమిని రూ. 10-20 లక్షలకే గుంజుకుంటోందని ధ్వజమెత్తారు.

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలను అరెస్ట్ చేయడం, టెంట్లను పీకేయడం 'ప్రజాపాలన' అనిపించుకోదని, ఇది పేదల పొట్ట కొట్టే 'భక్షక పాలన' అని దుయ్యబట్టారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుని, 22ఏ నిషేధిత జాబితాను రివ్యూ చేసే వరకు రైతుల తరపున బీఆర్ఎస్ పోరాటం ఆపదని స్పష్టం చేశారు.

వికారాబాద్ జిల్లాకు సీఎం, స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నా, అది జిల్లాకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు తనను అడ్డుకోలేరని, బాధితులను పరామర్శించేందుకు కచ్చితంగా పరిగి వెళ్లి తీరుతానని హరీశ్ రావు హెచ్చరించారు.

## నాతో సహా నా దేశప్రజలు

# ప్రాణత్యాగానికి సిద్ధమే

**మొదటి పేజీ తరువాయి...**
లక్ష్యం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ సారి ఎటువంటి డెడ్‌లైన్ పొడిగింపులు ఉండబోవని తేల్చిచెప్పారు. ఇరాన్‌ను తమ బలగాలు ఒక్కరాత్రిలో తుడిచి పెట్టేయగలవని.. ఆ రాత్రి మంగళవారం రాత్రే కావొచ్చనీ హెచ్చరించారు. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలకు, తాత్కాలిక ఒప్పందాలకు

## ఆంధ్రజ్యోతి ఆఫీస్‌ను

# తగలబెడతాం

**మొదటి పేజీ తరువాయి...**
నాయకుల కుటుంబ సభ్యుల గురించి తప్పుగా రాస్తే చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే ఆంధ్రజ్యోతి కార్యాలయాన్ని తగలబెడతామని హెచ్చరించారు.

"మీరు తిట్టిస్తే... మాకు తిట్టడం రాక కాదు, మా సంస్కారం అడ్డు వస్తోంది. మేము తిట్టడం మొదలుపెడితే మీరు రోడ్లపై తిరగలేరు" అని కూటమి నేతలను ఉద్దేశించి రోజా అన్నారు. చంద్రబాబు రాయలసీమలో పుట్టి ఈ ప్రాంతానికే ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 2 వేల కోట్లు ఖర్చు చేయలేని వ్యక్తి, అమరావతికి 2 లక్షల కోట్లు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చంద్రబాబు చీకటి ఒప్పందాలు చేసుకుని ఏపీ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. 87 శాతం పూర్తయిన రాయలసీమ ప్రాజెక్టులను నిలిపివేయడం అంటే ఈ ప్రాంత ప్రజల గొంతు కోయడమేనని, దీనిపై మహా ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు.

# దక్షిణాధిలో పుంజుకుంటున్న బీజేపీ

**పలుగుచెరువు నరేందర్ లాంటి యువకులు పార్టీ లోకి రావడం సంతోషకరం : ఎన్ రాంచందర్ రావు**

**బుద్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

దక్షిణాధి రాష్ట్రాలలో బీజేపీ బలపడుతుందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవాల సం దర్భంగా సోమవారం రాత్రి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉప్పర్పల్లి లో ఆయన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజూపాల్ గౌడ్ లతో కలసి పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు పలుగుచెరువు నరేందర్, అతని అనుచరులకు బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎన్ రాంచందర్ రావు మాట్లాడుతూ, తెలంగాణ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు నాయకులు, యువకులు బీజేపీ లో చేరుతున్నారన్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ళలలో రాబోయే గ్రేటర్ ఎన్నికలలో అన్ని డివిజన్లను పార్టీ గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటక లో గతంలో అధికారంలో ఉన్నామని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో స్థానిక సంస్థలలో గెలుపొం దడం జరిగిందన్నారు. గోవా రాష్ట్రంలో మూడవ సారి అధికారంలో కొనసాగుతున్నామన్నారు. తెలంగాణ లో రాబోయే ఎన్నికలలో అధికారంలోకి రాబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు విసిగి పోయారని, అందుకే వారిని ఇంటికి పంపించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ను రెండు సంవత్సరాలలో ప్రజలు తిరస్కరిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీలు ఆరు గ్యారం టీలు, పీజు రియంబర్స్మెంట్, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఇవ్వలేకపోయారన్నారు. రాబోయే గ్రేటర్ ఎన్నికలలో బీజేపీ విజయం ఖాయం అన్నారు. మూసీ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఇండ్లు కూల్చకుండ సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా పార్టీని ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన అవసరం కార్యకర్త బిలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ, పార్లమె ంటు లో కాంగ్రెస్ ఎంపీలకు తెల్ల కాగితం ఇచ్చి మీ పార్టీ సిద్ధాంతం, విధానాలు ఏంటని అడిగి రాసి ఇవ్వమని అడిగితే ఒక్కొక్కరు ఒక్కో తీరుగా రాసిస్తారని అన్నారు. అదే బీజేపీ ఎంపీలకు ఇస్తే మొదట దేశం కోసం పనిచేస్తామని, తర్వాత పార్టీ పటిష్టత కోసం అని, ఆ తర్వాతనే తమ స్వంత పనులకు ప్రాధాన్యత ఇస్తామని రాస్తారని అన్నారు. బీజేపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఏం చేసిన దేశం కోసం ఆలోచిస్తారన్నారు. పార్టీలో చేరిన వారికి, పార్టీ కోసం పనిచేసిన వారికి మంచి గుర్తింపు ఉం టుందన్నారు. పలుగుచెరువు నరేందర్ తో పాటు ఆయన సహచరులు రాకేశ్ లింగాల, పిట్ల రవీందర్, ఆదిరాల కిరణ్, ఆదిరాల రాజ్కుమార్, అమీర్పేట్ మధు, విట్టల మహేశ్, రాజేశ్, తరుణ్, మనోజ్, కె సాయి, మనోజ్, శివ, సాయిరాజ్, విశాల్, నాగేంద్ర, లక్ష్మణ్, రాము, సిద్దు, మనోజ్, విజయ్, చంద్రకాంత్ లు బీజేపీ లో చేరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ వీరేందర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు నాథరావు, రంగారెడ్డి జిల్లా కు చెందిన వై శ్రీధర్, ఎన్ మల్లారెడ్డి, ఎం కొమురయ్య, వి మల్లేశ్ యాదవ్, బొక్క బాల్ రెడ్డి, షాబాద్ విజయ్ కుమార్, , కాడెం సుధాకర్, సందీప్ ముదిరాజ్, మేకల వనితా రెడ్డి, సులిగె విఠల్, తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ లో చేరిన పలుగుచెరువు నరేందర్ కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు


బీజేపీ లో చేరిన పలుగుచెరువు నరేందర్, ఆయన సహచరులు



'రెన్సీ నోట్ల పై డాక్టర్ అంబేద్కర్ ఫోటో ను ముద్రించాలి అని కోరుతున్న విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ

## కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**బుద్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, రాజ్యాంగ నిర్మాత, ఆర్బీఐ ఏర్పడటానికి పునాది అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటో ను కరెన్సీ నోట్లపై ముద్రించాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామ క్రిష్ణ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మొదటి ప్రపం చ యుద్ధంలో బ్రిటీష్ పాలనలో భారత దేశం ఆర్థిక సంక్షోభానికి గురైందని, దీని నుంచి బయట పడేం దుకు ఇంపీరియల్ బ్యాంక్ 1921లో విఫల ప్రయత్నం గానే మిగిలిపోయాందన్నారు. ఆ సమయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషిం చారన్నారు. ఆయన గుర్తుగా కరెన్సీ పై అంబేద్కర్ పోటోను ముద్రించాలన్నారు. కార్యక్రమంలో ఈ శ్రీకాం త్, మహేందర్, బాలక్రిష్ణ, చరణ్, అంజి, రాజు, కరణు పాల్గొన్నారు.


ఆరోగ్య దినోత్సవం లో పాల్గొన్న వాకర్స్

## పెద్ద తాళ్ల కుంటలో ఆరోగ్య దినోత్సవం సందర్బంగా ఆరోగ్య ప్రతిజ్ఞ

**బుద్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా హైదర్ గూడ పెద్ద తాళ్లకుంట లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. స్పార్క్ వాకథాన్ తో పాటు యోగ, ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవగాహన శిబిరం జరిగింది. అహం సూత్ర మీడియా ల్యాబ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమాలలో స్థానికులు, మహిళలు, వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని, భోగం.. రోగం.. యోగ ఆరోగ్య యోగం అంటు ప్రతిజ్ఞ చేశారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కొప్పుల రాణి మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ కమిటీ ప్రతినిధి రాధాకాంత్ దాస్, పెద్ద తాళ్లకుంట వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జంగయ్య, దుర్గాదాస్, హరినాథ్, సహదేవరెడ్డి, లక్ష్మారెడ్డి, కొంగల్ల శ్రీనివాస్, అహం సూత్ర ప్రతినిధి అజిత్, సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త మ్యాడం మదుసూదన్, రాజకీయ నాయకులు ఎం కొమురయ్య, జయానందరెడ్డి, నల్లింగ్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి జేఎన్‌టీయూలో బాంబు బెదిరింపు కాల్.. ఉలిక్కిపడ్డ విద్యార్థులు

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

ఇటీవల తెలంగాణలో బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువగా వస్తున్నాయి. హైదరాబాద్‌లోని ప్రముఖ విద్యాసంస్థ కూకట్‌పల్లి జేఎన్‌టీయూ హెచ్ లో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చిన ఒక ఈ-మెయిల్ కలకలం సృష్టించింది. క్యాంపస్‌లో బాంబు పెట్టినట్లు ఆ మెయిల్‌లో పేర్కొనడంతో వర్సిటీ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.



**రంగంలోకి బాంబ్ స్క్వాడ్.. అణువణువూ తనిఖీలు**

సమాచారం అందుకున్న సైబరాబాద్ పోలీసులు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు వర్సిటీకి చేరుకున్నాయి. క్లాస్ రూమ్‌లు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్స్, లైబ్రరీ, హాస్టల్ ప్రాంగణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎలాంటి బాంబు లేదని గుర్తించారు. ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**ఆ ఈ-మెయిల్ వెనుక ఎవరు?**

ఈ బాంబు బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు పంపారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఐటీ సెల్, సైబర్ క్రైమ్ విభాగం సహాయంతో మెయిల్ ఐపీ అడ్రస్‌ను ట్రాక్ చేసే పనిలో పడ్డారు. ఇది కేవలం ఎవరైనా ఆకతాయిలు చేసిన పనినా లేక దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనే కోణంలో విచారణ సాగుతోంది. తప్పుడు వార్తలతో భయాందోళనలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## సీడ్ సర్టిఫికేషన్ కు లక్ష రూపాయలు డిమాండ్ చేసి తీసుకుంటున్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మంతటి గోవర్ధన్ అరెస్ట్

**బుద్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం):**



లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారుల కు పట్టు బద్ద రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం గోవర్ధన్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ నుంచి సీడ్ సర్టిఫికేషన్ సర్టిఫికెట్ ఇప్పించడానికి తనను ఆశ్రయించిన వ్యక్తి నుంచి లంచం ఆశించి దానిని తీసుకుంటున్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మంతటి గోవర్ధన్ ను మంగళవారం ఆయన చాంబర్ లో సిటీ రేంజ్ 2 ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. డాక్టర్ మంతటి గోవర్ధన్ నుంచి లక్ష రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ డీఎస్పీ గంగాసాని శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం... తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ నుంచి సీడ్ సర్టిఫికేషన్ సర్టిఫికేట్ తీసుకోవడానికి వెళ్లిన ఓ వ్యక్తికి అక్కడున్న సిబ్బంది మీరు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మంతటి గోవర్ధన్ ను కలిస్తే సీడ్ సర్టిఫికేషన్ సులభంగా వస్తుందని తెలిపారు. దీంతో ఆయన 2026 మార్చి నెలలో డాక్టర్ ఎం గోవర్ధన్ ను కలసి సీడ్ సర్టిఫికేషన్ సర్టిఫికేట్ కావాలని కోరాడు. దానికి మొదటగా రూ. 25వేలు ఇవ్వాలని పని పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఇవ్వాలని గోవర్ధన్ సూచించాడు. దీంతో సదరు వ్యక్తి మార్చి నెలలో గోవర్ధన్ కు రూ.25వేలు ఇవ్వగా ఆయన సీడ్ పర్టిపికేషన్ సర్టిఫికేషన్ ఇప్పించాడు. ఆ తర్వాత మరో లక్ష రూపాయలు ఇవ్వాలని ఫోన్ చేస్తున్నారు. దీంతో బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించాడు. ఏసీపీ అధికారులు మంగళవారం సదరు వ్యక్తికి లక్ష రూపాయలు ఇచ్చి పంపించగా మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ చాంబర్ లో ఆ మొత్తాన్ని డాక్టర్ ఎం గోవర్ధన్ కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎల్బీనగర్ లోని డాక్టర్ ఎం గోవర్ధన్ ఇంట్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నట్లు సమాచారం. నాంపల్లి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. అనంతరం ఏసీబీ డీసీపీ గంగసాని శ్రీధర్ మీడియా తో మాట్లాడుతూ, ఎవరు లంచం అడిగినా, 1064 కు ఫోన్ చేయాలని, లేదా 9440446106 కు కాల్ చేయాలన్నారు.

## రాజేంద్రనగర్ మునిసిపాలిటీ మాజీ ఛైర్మన్ దివంగత వీటి ప్రకాశ్ సతీమణి సునీత గుండెపోటుతో మృతి

**కుమారుడు వీపీ లలిత్ ను కలసి పరామర్శించిన నాయకులు, బంధువులు**

**బుద్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**



రాజేంద్రనగర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దివంగత వి టి ప్రకాశ్ సతీమణి వి సునీత మంగళవారం గుండెపోటు తో గగన్ పహాడ్ లోని ఆమె నివాసం లో తుదిశ్వాస విడిచారు. ఆమె పార్లమెంటు మాజీ సభ్యులు దివంగత వి తులసీరాం కు కోడలు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు అక్క కూతురు. సునీత మరణవార్త గురించి తెలుసుకున్న తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రాజేంద్రనగర్ మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సామ భూపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు వై. శ్రీధర్, జోగి రవి, తలారి అశోక్, ఎం యాదమ్మ యాదవ్, కోరని బాల్ రాజ్, కెఎస్ దయానంద్, వనం నరసింహ మాదిగ, పి ఉమా మహేశ్వరి, నందిగామ నరసింహ, ధీరజ్ యాదవ్, శేఖర్ యాదవ్, తదితరులు గగన్పహాడ్ లోని సునీత నివాసానికి చేరుకుని ఆమె కుమారుడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వీపీ లలిత్ ను ఓదార్చారు. గగన్ పహాడ్ లో మంగళవారం సాయంత్రం సునీత అంత్యక్రియలు జరిగాయి.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం):**



పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ. 7,29,000 మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం నాయకులు , స్థానికుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరమైన కుటుంబాలకు, ముఖ్యంగా వైద్య అవసరాలకు, అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానోఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా కృషి చేస్తామని, ప్రజల సంక్షేమం తమకు ముఖ్యమని ఆయన చెప్పారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కల్తీ కుర్ కురే ఉత్పత్తులు, మసాలాలు తయారు చేస్తున్న పరిశ్రమలపై హెచ్ ఫాస్ట్ దాడులు




కుర్ కురే తయారీ గోదాము పై పోలీసుల దాడి

**ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**80 వేల సరుకు స్వాధీనం**

**బుద్వేల్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం) :**

కల్తీ కుర్ కురే ఉత్పత్తులు, మసాలాలు తయారు చేస్తున్న రెండు పరిశ్రమలపై హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైవ్ లెన్స్ టీం, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మైలార్ దేవ్ పల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు చేసారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని టాటా నగర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా ఫైన్ ట్రేడర్స్ పేరుతో చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా తినే కుర్ కురే ను అపరిశుభ్ర వాతావరణంలో తయారు చేస్తున్నారు. కుర్ కురే తయారీలో కెమికల్స్ వాడుతున్నారు. పరిశ్రమలోగడువు తేదీ ముగిసిన మిర్చి పౌడర్ , కలర్స్ ను వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. 40 వేల వీలువ చేసే ముడి సరుకును స్వాధీనం చేసుకుని నిర్వహకుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దాడులలో హెచ్ ఫాస్ట్ ఎస్సై అఖిల్, మైలార్ దేవ్ పల్లి ఎస్సై విశ్వనాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన పారిశ్రామిక వాడలో సిల్వర్ మసాలా ప్రొడక్ట్స్ తయారీ పరిశ్రమపై దాడులు నిర్వహించారు.

**పరిశ్రమలో మసాలాలు**

హానికరమైన రసాయన పదార్థాలు, నాణ్యతలేని, అపరిశుభ్రమైన పదార్థాలతో తయారు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పరిశ్రమపై దాడులు చేసి 40 వేల వీలువ చేసే సరుకునుస్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సౌమ్యుడు సమ్మయ్య సేవలు కొనియాడిన అధికారులు

### పదవి విరమణ చేసిన ఎస్ ఏ ఓ సమ్మయ్యకు ఘనంగా సన్మానం

### సమ్మయ్య, విఘ్నేశ్వరి దంపతులను సన్మానించిన ఎస్ ఈ చంద్రమోహన్, ఎస్ఏఓ లోకేశ్వరయ్య, ఏవో శ్రీకాంత్



పదవి విరమణ చేసిన ఎస్ ఏ ఓ సమ్మయ్య, విఘ్నేశ్వరి దంపతులను సన్మానిస్తున్న ఎస్ ఈ చంద్రమోహన్, ఎస్ ఏ ఓ లోకేశ్వరయ్య.


పదవి విరమణ సందర్భంగా సమ్మయ్య, విఘ్నేశ్వరి దంపతు లను సన్మానిస్తున్న సెంట్రల్ సర్కిల్ స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, అవినాష్,



సమ్మయ్య, విఘ్నేశ్వరి దంపతులను సన్మానిస్తున్న ఏవో శ్రీకాంత్, ఉద్యోగులు కళ్యాణి, మౌనిక, జస్వన

**చిక్కడపల్లి, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)**

టీజీఎస్పీడీసీఎల్ సెంట్రల్ సర్కిల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (ఎస్ ఏ ఓ) గా పనిచేసి స్వచ్ఛంద పదవి విరమణ చేసిన బి సమ్మయ్య, విఘ్నేశ్వరీ దంపతులను అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం ఆర్టిసి క్రాస్ రోడ్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో సర్కిల్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో సర్కిల్ ఎస్ ఇ టి ఆర్ చంద్రమోహన్, ఎస్ ఏ ఓ లోకేశ్వరయ్య, డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) సుచేంద్రనాథ్, రాజేంద్రనగర్ సర్కిల్ ఇంచార్జ్ ఎస్ ఏ ఓ కొండారెడ్డి, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ నంద, మెహదీపట్నం డివిజన్ డి ఈ టి సుధీర్, అజమాబాద్ డిఈ కమల్ కుమార్, సైఫాబాద్ డి ఈ శ్రీధర్, డి ఈ లు శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్యలు శాలువాతో సత్కరించి వేడుకోలు పలికారు ఈ


సమ్మయ్యను సన్మానిస్తున్న స్పాట్ బిల్లింగ్ ఏజెన్సీ ప్రతినిధులు ఎం దామోదర్ రెడ్డి, భరద్వాజ్


పదవి విరమణ సందర్భంగా సమ్మయ్యను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్చార్జి ఎస్ ఏ ఓ కొండారెడ్డి

సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సమ్మయ్య విధి నిర్వహణలో ఎంతో బాధ్యతగా పనిచేశారన్నారు. సమ్మయ్య శేష జీవితం ఆరోగ్యం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు నిరంజన్, రవికుమార్ రెడ్డి, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారం కుడి కుంటలో అగ్ని కీలలు

### దట్టమైన పొగతో ఉక్కిరిబిక్కిరైన శక్తి ఎన్ క్లేవ్ కాలనీ వాసులు

**పటాన్ చెరు, ఏప్రిల్ 7 ( ప్రభాత ఉదయం):**

బొల్లారం డివిజన్ పరిధిలోని కుడి కుంటలో అగ్ని కీలలు ఎగసి పడ్డాయి. మంగళవారం సాయంత్రం సమయంలో దట్టమైన పొగతో మంటలు వ్యాపించాయి. దీంతో పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. దట్టమైన పొగ వ్యాపించడంతో తో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. కుడి కుంటను ఆనుకుని ఉన్న శక్తి ఎన్ క్లేవ్ కాలనీ వాసులు ఈ ఘటనపై అగ్ని మాపక కేంద్రానికి, జిహెచ్ఎంసి అధికారులకు పిర్యాదు చేశారు. కొంతసేపటికి మంటలు అదుపులోకి రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మంటల వ్యాప్తికి కారణం మాత్రం తెలియరాలేదు.

# ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబరిచిన 5వ తరగతి మానస

### మానసను అభినందించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 ( ప్రభాత ఉదయం)**



గద్వాల శ్రీ చైతన్య పాఠశాలలో 5వ తరగతిచదువుతున్న మానస ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఫలితాలు సాధించిన సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న పలువురు విద్యార్థినిలతో పాటు మానసను అభినందించారు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గద్వాల జిల్లాకు తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు.

# తారానగర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

### ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహణ

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 07, ( ప్రభాత ఉదయం)**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తారానగర్ వీకర్ సెక్షన్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. చందానగర్‌కు చెందిన స్మిత దంత వైద్యశాల సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్థానికులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు, టూత్ పేస్టులు, బ్రష్‌లను పంపిణీ చేశారు. దంత సంరక్షణే ఆరోగ్యానికి కీలకం అన్నారు.ఈ సందర్భంగా స్మిత దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ స్వాతి, డాక్టర్ భువన పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఉదయం రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలని వారు సూచించారు. ఆహారం తీసుకున్న వెంటనే నీటితో నోటిని శుభ్రంగా పుక్కిలించాలని తెలిపారు. దంత సమస్యలను అశ్రద్ధ చేస్తే ఆహారం సరిగ్గా నమలలేక అజీర్తి సమస్యలు వస్తాయని, అది క్రమంగా లివర్, కిడ్నీ గుండె జబ్బులకు దారితీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. కన్వీనర్ రామస్వామి యాదవ్‌కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదం 'ఆరోగ్యం కోసం విజ్ఞానంతో కలిసి నిలబడదాం' అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఆర్థిక భారం లేకుండా వైద్యం అందాలని ఆకాంక్షించారు. రోజుకు 40 నిమిషాల వ్యాయామం, మానసిక ప్రశాంతత కోసం ధ్యానం చేయాలని కోరారు. తాజా ఆకుకూరలు, పండ్లు, పీచు పదార్థాలు ఉన్న ఆహారం మరియు తృణధాన్యాలను నిత్యం తీసుకోవాలని సూచించారు. సమయ పాలనతో కూడిన భోజనం క్రమశిక్షణతో కూడిన జీవనశైలితోనే 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న మాటను నిజం చేసుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థులు ప్రతిభను గుర్తించేందుకు దోహదపడుతుంది

### మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం):**

వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల ప్రతిభను వెతికి తీయడానికి ఉపయోగ పడుతుందని జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం బొల్లారం వైస్సార్ కాలనీలోని వశిష్ట పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపొందించేందుకు సైన్స్ ఫైయిర్ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని బాల్ రెడ్డి చెప్పారు. వశిష్ట పాఠశాల విద్యార్థులు అనేక విభాగాల్లో తయారు చేసిన వివిధ రకాల నమూనాలను పాఠశాల కరెస్పాండంట్ లోకనాధంతో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల నమూనాల పనితీరు గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల సహకారంతో ఇలాంటి వైజ్ఞానిక విషయాలు తెలుసుకుని వాటిని గురించి వివరించడం అభినందించదగ్గ విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాగ్దేవి పాఠశాల కరెస్పాండంట్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి,గీతాంజలి రోబోటిక్స్ పాఠశాల నిర్వాహకులు కృష్ణ కిషోర్,సెయింట్ జాన్స్ స్కూల్ నిర్వాహకులు శ్రీనివాస్, బొల్లారం పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ప్రభుకుమార్,వ్యాసా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగిరెడ్డి, వశిష్ట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి,మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# మట్టి తరలిస్తున్న ట్రాక్టర్, ఎక్స్‌కవేటర్ సీజ్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

ఎటువంటి అనుమతులు లేకుండా గ్రామ కంఠం భూమి నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను, ఒక ఎక్స్‌కవేటర్‌ను మంగళవారం సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు కేటిదొడ్డి తహసీల్దార్ కరుణాకర్ తెలిపారు. కేటిదొడ్డి మండలపరిధిలోని ఇర్కిచేడు గ్రామ కంఠం భూమి నుంచి నాలుగు ట్రాక్టర్లు, జేసీబీతో అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో తహసీల్దార్ కరుణాకర్,ఎస్ఐ పి.శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నాలుగు ట్రాక్టర్లు, ఒక ఎక్స్‌కవేటర్‌పే పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.



# సీఎం సహాయనిధి ఒక గొప్ప వరం

### ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)**

సీఎం సహాయనిధి ఎంతో మంది నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గద్వాల నియోజకవర్గంలోని ధరూర్, కేటిదొడ్డి, గట్టు, మల్దకల్, గద్వాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# డెడ్ స్టోరేజ్ దిశగా జూరాల

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)**

ఉమ్మడి పాలమూరు జిల్లా వరప్రదాయినిగా ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరువకు వచ్చింది. మండుతున్న ఎండలతో నీటి ఆవిరి పెరిగి, జలాశయాల్లో నీరు అడుగంటుతున్నాయి.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా, 3.71 టీఎంసీలు డెడ్ స్టోరేజీలో ఉంటుంది. మిగిలిన నీటిని మాత్రమే గ్రావిటీ ద్వారా విడుదల చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం ప్రాజెక్టులో 4.212 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అంటే 3.71 టీఎంసీలు డెడ్ స్టోరేజీ పోను విడుదల చేసుకోవడానికి వీలుగా 0.5 టీఎంసీల నీరు మాత్రమే మిగిలి ఉంది. అది కూడా విడుదల చేస్తే ప్రాజెక్టు పూర్తి స్థాయిలో డెడ్ స్టోరేజీకి చేరుకుంటుంది. గత సంవత్సరంజూన్ నుంచి మొదలుకుని నవంబరు వరకు ఎగువ ప్రాంతాల్లో వర్షం కురవడంతో ఒక పంట కాలం మొత్తం వరద రోజుల్లోనే పూర్తయ్యింది. వానాకాలం పంట పూర్తయిన తర్వాత కూడా ప్రాజెక్టులో నీళ్లు పుష్కలంగా ఉండటంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డు సమావేశంలో జూరాల



కుడి,ఎడమ కాలువల మీద ఆదారపడిన పంటలకు వారబందీ పద్ధతిలో సాగునీటిని విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఏప్రిల్ 15 వరకు ఆయకుట్టుకు సాగునీరు అందిస్తామని గత నెలలో ఇరిగేషన్ ఆఫీసర్లు ప్రకటించారు. చెప్పిన టైం కంటే వారం రోజుల ముందే నీటి విడుదలపై సందిగ్ధత నెలకొంది.జూరాల అడుగంటుతున్న నీటి మట్టాని దృష్టిలో పెట్టుకుని త్రాగు నీటి అవసరాల కోసం 5 టిఎంసీల నీరు విడుదల చేయాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. వేసవిని దృష్టిలో పెట్టుకుని గద్వాల, వనపర్తి జిల్లాల తాగునీటి ఎద్దడిని నివారించేందుకు కర్నాటక అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జూరాల ప్రాజెక్టులో 9.657 టిఎంసిలకు గాను 4.212 టిఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. ఎండకాలం సీజన్ ప్రారంభమైనప్పటికి మండుతున్న ఎండలతో నీటి ఆవిరి పెరిగి, జలాశయాల్లో నీరు అడుగంటుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితి ఇలా కొనసాగితే రానున్న మే, జూన్, జూలై నెలల్లో కూడా త్రాగు నీటికి ఇబ్బందులు తప్పవని విశ్లేషకుల అభిప్రాయం. ఒక వేళ కర్ణాటక ప్రభుత్వం 3 నుంచి 5టీఎంసీల విడుదల చేస్తే తాగునీటికి డోకాలేకపోవచ్చు.

**ప్రశ్నార్థకంగా నెట్టెంపాడు**

జూరాలలో నీటి మట్టం గణనీయంగా పడిపోతున్న నేపథ్యంలో జూరాల మీద ఆదారపడిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ర్యాలంపాడు రిజర్వాయర్ లు ద్వారా సాగు నీరు ప్రశ్నార్థకంగా మారింది. జూరాలలో నీటి నిల్వలను దృష్టిలో పెట్టుకొని జూరాల కుడికాలువ, ఎడమ కాలువల ద్వారా వారబందీ విధించి త్రాగు, సాగుకు నీరందిస్తున్నారు. పంట చివరి దశలో ఉండటంతో మరో వారం రోజులు సాగునీరందిస్తే గట్టేక్కే పరిస్థితి ఉందని ఆయకట్టు రైతులు పేర్కొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం






### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్.

### సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే వృధానే: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)**

ప్రతి మనిషి జీవితంలో ఆరోగ్యంగా ఉండడం ప్రధానమని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఎవరైనా సరే తాము అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గద్వాల పాత డీఎంహెచ్వో కార్యాలయం వద్ద గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ హెల్త్ డే ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులతోపాటు ముఖ్య అతిథులు, వైద్య సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా పాత బస్టాండ్ మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్" నినాదంతో ఈ ఏడాది వరల్డ్ హెల్త్ డే ను నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా వైద్యాధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి మనిషి తమ జీవితంలో వ్యాయామాన్ని, యోగ, ధ్యానంను ఒక భాగంగా చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... మనిషికి ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే వృధానే అని అభిప్రాయపడ్డారు. అందుకే మన పెద్దలు "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదాన్ని చెప్పడం జరిగిందన్నారు. ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేసి అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, డిడబ్ల్యుఓ సునంద, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, పలువురు కౌన్సిలర్లు, లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

### పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)**

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి టెక్నో పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని తరగతి గదులను సందర్శించి,విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును గమనించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ ఫోన్లు అనుమతించరాదని అన్నారు. పరీక్ష సమయంలో బిట్ పేపర్‌ను సమయానికి అందజేయాలన్నారు. సమాధాన పత్రాలను తీసుకునే సమయంలో పరిశీలించాలని సూచించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు.ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా,పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పరీక్ష కేంద్రం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### చదువులో ప్రతిభ చాటి ఉత్తమ ఫలితాలు సాధించాలి

### గురుకుల పాఠశాల పర్యటనలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)**



గురుకుల పాఠశాల వంటశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాష

గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం ఉండవెల్లిలోని ప్రభుత్వ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వంటగది, భోజనశాల, నిల్వ గది, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంట గదిలో ఎల్లప్పుడూ శుభ్రతను పాటిస్తూ, ఆరోగ్యానికి అనుకూలమైన వాతావరణం ఉండేలా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్టోర్ రూమ్ లో అవసరమైన సరుకులు తగిన మోతాదులో నిల్వ ఉంచాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని ఆదేశించారు. తరువాత విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్ భోజనం, క్రీడా సమయం, తరగతులు, మరుగుదొడ్ల పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణపై వివరాలు తెలుసుకోగా, విద్యార్థినులు సంతృప్తికరంగా సమాధానాలు ఇచ్చారు. విద్యార్థినులు బాగా చదివి రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన మార్గదర్శనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మరుగుదొడ్లు రోజుకు కనీసం రెండు సార్లు శుభ్రం చేయాలని, పాత వస్తువులను తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు., అనుమతి లేని వ్యక్తులను పాఠశాల ప్రాంగణంలోకి అనుమతించకూడదని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ ధరణీషా, ఎంపీడీఓ తిరుపతయ్య, ప్రధానోపాధ్యాయులు ఎలిజబెత్, పాఠశాల సిబ్బంది,విద్యార్థినులు, తదితరులున్నారు.



టీజీఆర్ఎస్ సంఘం అద్వర్యంలో ప్రొహిబిషన్ పూర్తి చేయ్యాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పరిపాలన అధికారులు

# ప్రొహిబిషన్ పూర్తి పూర్తి చేయాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)**

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు తమ ప్రోబేషన్‌ను పూర్తి చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు సేవల అందజేత, రికార్డుల నిర్వహణ, పరిపాలనా బాధ్యతల నిర్వహణలో తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగంలో కీలక భాగస్వాములుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తమ సేవలను పరిగణనలోకి తీసుకుని, ప్రోబేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కలెక్టర్ తమ సమస్యలను చదివి, సానుకూలంగా స్పందించి సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలటీజీఅర్ఎస్ఏ సంఘం నాయకులు.అజిత్ కుమార్, ప్రశాంత్ గౌడు, శివ కుమార్,రాజేష్, జీపీఏ సంఘం జిల్లా అధ్యక్షులుయం.డి.షేక్ షావలి, ప్రధాన కార్యదర్శిబి.రాములు, జిల్లా కోశాధికారిబి.లక్మన్న, మహిళా ప్రధాన కార్యదర్శి అశ్వథ,రాష్ట్ర నాయకులు ఆనంద్,బుడ్డన్న, రాముడు,వెంకట్,పరుష రాముడు,రహమతుల్లా,జి.వెంకటేష్,గోవర్ధన్,రామక్రిష్ణ,ఆంజనేయులు,కొండయ్య,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



తైక్వాండో బాక్సింగ్ డ్యాన్స్ నూతన అకాడమీ ప్రారంభిస్తున్న దృశ్యం

# తైక్వాండో బాక్సింగ్ డ్యాన్స్ నూతన అకాడమీ ప్రారంభించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07(ప్రభాత ఉదయం):**

జిల్లా కేంద్రంలో గత 20సం,,లుగా విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ అందిస్తున్న మాస్టర్ ఎండి. అబ్బాస్ నూతన శిక్షణ అకాడమీ హైదరాబాద్ రోడ్, ఎస్బిఐ బ్యాంక్ బిల్డింగ్ లోకి మార్చిన సందర్బంగా జనగామ ప్రజా వైద్యులు డాక్టర్ రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంబించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ టైక్వాండో, బాక్సింగ్, డ్యాన్స్, క్లాసులు నిర్వహిస్తున్న ఈ మాస్టర్ అబ్బాస్, హరీష్ నీ అభినందిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారనీ, ముఖ్యంగా యువత చెడు మార్గంలో నడవడం మానుకుంటారని, డ్రగ్స్ కి గంజాయిలకి దూరంగా ఉంటారని, జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తుంటే విద్యార్థులకు చెడు మార్గాల్లో వెళ్లకుండా ఆపగలుగుతామని, వేసవికాలంలో సమయం వృధా చేయకుండా ఏదైనా ఒక ఆర్ట్ నేర్చుకుంటే పిల్లలు బాగుంటురని, ముఖ్యంగా వేసవికాలంలో పిల్లలు బావులు, చెరువుల దగ్గర వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో జె ఏ సి కన్వీనర్ మంగళంపల్లి రాజు, తుంగ కౌశిక్, కుమార్ యాదవ్, ఆసర్ల సుభాష్ , ఇన్స్ట్రక్టర్ మెరుగు క్రాంతి, సంఘ మణిదీప్, సిహెచ్ అనూష, బానోతు రుద్ర, సిహెచ్ అఖిల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



**తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కొత్తకోట మండల నాయకులు**

**ప్రభాత ఉదయం కొత్తకోట**



# నిరుపేదల నివసిస్తున్న బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనకి వినతి పత్రం అందించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గంలో నిరుపేదలు నివసిస్తున్న పలు బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల విషయమై మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన నీ ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నిరుపేదలను నివసిస్తున్న బస్తీలతోపాటు మధ్యతరగతి ప్రజల ఆవాసాల్లోను కొన్ని ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలు సరిగాలేవని ఆయా ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. వీటితోపాటు బస్తిలో ఉన్న ఖాళీ స్థలాల్లో కమ్యూనిటీ హాల్స్ ను నిర్మించి స్థానిక ప్రజలకు, మహిళా సంఘాలకు అందజేయాలని సూచించారు. గతంలో ప్రారంభమై కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రారంభం కావాల్సి ఉన్న పనులను ప్రారంభించాలని రమేష్ సృజన కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటా

### ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం)**

ఫతేనగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటారని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ న్యూ గౌతమ్ నగర్ లో డ్రైనేజీ మ్యాన్ హోల్ బ్లాక్ అయిందని, అలాగే కుంగిపోయిందని స్థానికులు వాట్సప్ ద్వారా సతీష్ గౌడ్ దృష్టికి మంగళవారం తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన జలమండలి మేనేజర్ హిందుజా తో కలిసి అయ్యా వీధులలో పర్యటించి సంబంధిత కాంట్రాక్టర్ స్వామికి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అవసరమైన చోటు నూతన పైపులైన్లను వేసి ఈ సమస్యను వెంటనే కొలిక్కి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, శశి, సాయినాథ్ గౌడ్, సురేందర్ నాయుడు, అబ్దుల్, మాలిక్, రహిమ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్

### తెలంగాణలో మా పార్టీ వారు చూసుకుంటారని ఎద్దేవా

**తిరువనంతపురం, ఏప్రిల్ 07(ప్రభాత ఉదయం):**

తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిప్పికొట్టారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు. తమ పార్టీ నేతలు అక్కడ రేవంత్ వ్యవహారంపై మాట్లాడుతారని అన్నారు. నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు.


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608